# NEWS REPORT

ఆంధ్రప్రభ

# వైఎస్సార్ వర్సిటీలో అప్లైడ్ ఆర్ట్స్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల కళా ప్రదర్శన



విద్యార్థుల కళా ప్రదర్శన

**కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 26(ఆంధ్ర ప్రభ):** డాక్టర్. వైఎస్సార్ వర్సిటీ లో అప్లైడ్ ఆర్ట్స్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల చిత్ర కళా ప్రదర్శన ఘనంగా జరిగిం ది. ఈ ప్రదర్శ నలో విద్యార్థులు అద్భుతంగా రూపొందించిన కళలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య విశ్వనాథ కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థులు రూపొందించిన చిత్రాలు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉన్నా యని ప్రశంసించారు. అలాగే నైపుణ్యాలను మెరుగు పరుచుకునేందు కు తగిన సూచనలు అందించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమములో అతిథిగా పాల్గొన్న సిఆర్ఐ సంస్థల అధినేత సునీల్ జయంత్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.. ఈకార్యక్రమంలో విభాగాధిపతి ఎ.జయచంద్ర రావు, అధ్యాపకులు మాస్టర్ క్రాంతిక ుమార్, శివయ్య, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

# డాక్టర్ వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూ అంతర్జాతీయ శిల్పకళా దినోత్సవం

**కడప ఎడ్యుకేషన్,ఏప్రిల్ 26 (ఆంధ్ర ప్రభ):** అంతర్జాతీయ శిల్పకళా దినోత్సవం సందర్భంగా డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ,స్కల్ప్చర్ విభాగం విద్యార్థుల కళా ప్రదర్శనను ఘనంగా నిర్వహించింది. విద్యార్థుల శిల్పకళా ప్రతిభను ఉద్ఘాటిస్తూ, కళాకృతుల ప్రదర్శనను నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉపకు లపతి ప్రొఫెసర్ జి. విశ్వనాథ కుమార్ విద్యార్థుల శిల్ప ప్రదర్శనను అభినందిస్తూ, ఈ వేడుక ద్వారా విశ్వవిద్యాలయం సృజనాత్మకతను ప్రోత్సహించడంలో, భవిష్యత్ కళాకారులను ప్రేరేపించడంలో, శిల్ప కళా రంగానికి మద్దతు ఇవ్వడంలో తన నిబద్ధతను మరోసారి నిరూపించుకుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉన్నత ప్రదర్శన కు ఏర్పాట్లుచేసిన శిల్పకల విభాగ అధ్యాపకులను , విద్యార్థులను వీసీ అభినందించారు.



అంతర్జాతీయ శిల్లకళా దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

27/04/2025 | Kadapa | Page : 3
Source : https://epaper.prabhanews.com

ఈనాడు
epaper.eenadu.net

# కళాకృతుల ప్రదర్శన

**మారుతీనగర్, న్యూస్‌టుడే:** ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో శిల్పకళ విభాగం చివరి సంవత్సరం విద్యార్థులు రూపొందించిన కళాకృతులను సోమవారం ప్రదర్శించారు. ఉపకులపతి ప్రొఫెసర్ విశ్వనాథకుమార్ తిలకించి, విద్యార్థులను అభినందించారు. ప్రదర్శనలతో విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించవచ్చని తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కళాకృతులను పరిశీలిస్తున్న వీసీ విశ్వనాథకుమార్

Date : 29/04/2025 EditionName : ANDHRA PRADESH ( YSR ) PageNo :

సాక్షి

# కళా ప్రదర్శన నిర్వహణతో సృజన పెంపు

**కడప ఎడ్యుకేషన్ :** 'ఎమర్జింగ్ విజన్స్' ప్రదర్శన ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక పెంపొందుతుందని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జి. విశ్వనాథ కుమార్ పేర్కొన్నారు. సోమవారం డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో శిల్పకళ విభాగం చివరి సంవత్సరం విద్యార్థులు కళాకృతులను ప్రదర్శించారు. సంబంధిత కార్యక్రమాన్ని వీసీ విశ్వనాథకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కళా ప్రదర్శనను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ ద్వారా భవిష్యత్తులో కళాకారులకు ప్రేరణగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంట్, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీసీ విశ్వనాథ్‌కుమార్

29/04/2025 | YSR Kadapa (Kadapa City) | Page : 11
Source : https://epaper.sakshi.com/

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

# డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో ఎమర్జింగ్ విజన్స్ తుది ప్రదర్శన

**కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 28 (ఆంధ్ర ప్రభ):** డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో శిల్పకళ విభాగం చివరి సంవత్సరం విద్యార్థులు రూపొంధించిన కళాకృతులను  విభాగాధిపతుల మార్గదర్శనంలో ప్రదర్శించారు. డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ గౌరవనీయ ఉపకులపతి ప్రొఫెసర్ జి. విశ్వనాధ కుమార్ కళా ప్రదర్శనను ప్రారంభించి, విద్యార్థు లను అభినందించారు. ఈ తరహా ఎమర్జింగ్ విజన్స్ వంటి కార్యక్రమాలను విశ్వవిద్యాలయం లో నిర్వహించడం ద్వార విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించవచ్చునీ  భవిష్యత్తు కళాకారులకు ప్రేరణ ను కలిగించవచ్చునీ  ఆయన పేర్కొన్నారు.

సాక్షి

# ఏఎఫ్‌యూలో శిల్పకళా దినోత్సవం

కడప ఎడ్యుకేషన్: అంతర్జాతీయ శిల్పకళా దినోత్సవం సందర్భంగా శనివారం డాక్టర్ వైఎస్ ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ, కల్చరల్ విభాగం విద్యార్థుల కళా ప్రదర్శనను ఘనంగా నిర్వహించింది. విద్యార్థుల శిల్పకళా ప్రతిభను ఉద్ఘాటిస్తూ, కళాకృతుల ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా  ఉపకులపతి ప్రొఫెసర్ జి. విశ్వనాథ కుమార్ విద్యార్థుల శిల్ప ప్రదర్శనను అభినందిస్తూ, ×ఈ వేడుక ద్వారా విశ్వవిద్యాలయం సృజనాత్మకతను ప్రోత్సహించడంలో, భవిష్యత్ కళాకారులను ప్రేరేపించడంలో , శిల్ప కళా రంగానికి మద్దతు ఇవ్వడంలో తన నిబద్ధతను మరోసారి నిరూపించుకుందన్నారు.  ఈ సందర్భంగా ఉన్నత ప్రదర్శనకు ఏర్పాట్లు చేసిన శిల్పకల విభాగ అధ్యాపకులను వీసీ అభినందించారు.

# చిత్రాలు సమాజానికి స్ఫూర్తిగా ఉండాలి

కడప ఎడ్యుకేషన్: విద్యార్థులు రూపొందించిన చిత్రాలు సమాజానికి స్ఫూర్తిగా ఉండాలని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వీసీ ఆచార్య విశ్వనాథకుమార్ పేర్కొన్నారు. శనివారం  డాక్టర్. వైఎస్సార్ వర్సిటీ లో అప్లైడ్ ఆర్ట్స్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల చిత్ర కళా ప్రదర్శన ఘనంగా జరిగింది. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తాము  రూపొందించిన కళా చిత్రాలను  ప్రదర్శించారు.  సీఆర్ఐ సంస్థల అధినేత సునీల్ జయంత్ మాట్లాడుతూ విద్యార్థులు తమ కళా నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి జయచంద్ర రావు, అధ్యాపకులు మాస్టర్ క్రాంతి కుమార్, శివయ్య, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

27/04/2025 | YSR Kadapa (Kadapa City) | Page : 3
Source : https://epaper.sakshi.com/

# క్యాలెండర్ ఆవిష్కరణ

కడప ఎడ్యుకేషన్: కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహా సంఘ నూతన క్యాలెండర్‌ను శుక్ర వారం వర్సిటీ ఉపకులపతి ఆచార్య జి. విశ్వ నాథ కుమార్, కులసచివులు ఎస్. రాజేష్ కుమార్‌రెడ్డి సంయుక్తంగా ఆవిష్కరించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడు దల చేసిన సెలవు దినాలకు అనుగుణంగా క్యాలెండర్ వుందని వర్సిటీ రిజిస్ట్రార్ అన్నారు. కార్యక్రమంలో వర్సిటీ అదనపు పరీక్ష నియం త్రణాధికారి డా. జి. ఫణీంద్ర రెడ్డి, వర్సిటీ పౌరసంబంధాల అధికారి వి. శివకృష్ణా రెడ్డిలు పాల్గొన్నారు.




వైఎస్ఆర్ కడప జిల్లా వార్తలు.. వే2న్యూస్‌లో. డౌన్లోడ్ way2news way2.co/z7pshd

## ఎబీఆర్ఎస్ఎమ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఉపకులపతి

కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహా సంఘ నూతన క్యాలెండర్ ను వర్సిటీ ఉపకులపతి ఆచార్య జి. విశ్వనాధ కుమార్, కులసచివులు ఎన్. రాజేశ్ కుమార్ రెడ్డి సంయుక్తంగా శుక్రవారం ఆవిష్కరించారు. అందరికీ ఉపయోగకరంగా రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డా.జి. ఫణీంద్ర రెడ్డి, వి. శివకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

01:53 pm,8th Feb 2025

0 0 0

ఆంధ్రప్రభ

బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో విద్యార్థులకు అవగాహన



**విజ్ఞానభరితమైన ఉపన్యాస కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఆర్ఎన్ఎస్ మూర్తి**

**కడప ఎడ్యుకేషన్, ఫి బ్రవరి 12 (ఆంధ్ర ప్రభ) :** వైఎస్ఆర్ కడప, ఆంధ్రప్రదేశ్‌లోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డాక్టర్ వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూ లో బుధవారం ప్రముఖమైన, విజ్ఞానభరితమైన ఉపన్యాస కార్యక్రమం విజయవంతంగా జరిగింది . ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, విజయవాడకు చెందిన డాక్టర్ ఆర్.ఎన్.ఎస్. మూర్తి , ప్రధాన వక్తగా హాజరై విలువైన విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో -ఆర్కిటెక్చర్ అకౌస్టిక్స్ అండ్ లైటింగ్ అనే ప్రాథమిక అంశంపై మొదటి సెషన్ నిర్వహించబడింది, తదుపరి హౌసింగ్ అంశంపై చర్చ కొనసాగింది. డాక్టర్ మూర్తి భవన నిర్మాణంలో శబ్ద నియంత్రణ, కాంతి వినియోగంపై తన విశేష అనుభవాన్ని పంచుకున్నారు. శబ్ద శోషక పదార్థాల వినియోగం, ఇంధనాన్ని ఆదా చేసే దీపాల అమరిక వంటి అంశాలను వివరించారు. విద్యార్థుల అవగాహన పెంపొందించేలా వాస్తవ జీవన ఉదాహరణలు అందించ డంతో పాటు, తన వృత్తిపరమైన అనుభవాలను ఆసక్తికరంగా వివరించారు. ఆర్కిటెక్చర్ విభాగానికి చెందిన ప్రేమ్ సమీర్, విజయ్ నాయుడు గార్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఆర్కిటెక్చర్, ప్లానింగ్, గేమ్ డిజైన్ తదితర విభాగాల- నుండి విద్యార్థులు, అధ్యాపకులు, ప్రొఫెషనల్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవినాష్ రెడ్డి, డా. ఈశ్వరరావు, డాక్టర్ జి. ఫణీంద్ర రెడ్డి విలువైన సూచనలు అందించారు. సృజనాత్మకత, నూతన ఆలోచనల అభివృద్ధికి తోడ్పడే ఈ తరహా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా కొనసాగాలని అందరూ ఆకాంక్షించారు. ఆర్కిటెక్చర్ రంగంలో అగ్రగామిత్వానికి, కొత్త ఆవిష్కరణలకు విశ్వవిద్యా లయం ఇచ్చే ప్రాధాన్యతలో ఇది మరో మైలురాయి గా నిలిచింది.

## శబ్ద నియంత్రణ,

# కాంతి వినియోగంపై విద్యార్థులకు అవగాహన



కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

భవన నిర్మాణంలో శబ్ద నియంత్రణ, కాంతి వినియోగం గురించి స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ప్రొఫెసర్ డా. ఆర్.ఎన్.ఎస్. మూర్తి విద్యార్థులకు వివరించారు. బుధవారం కడపలో డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్కిటెక్చర్ అకౌస్టిక్స్ అండ్ లైటింగ్, హౌసింగ్ అంశాలు గురించి తెలిపారు. శబ్ద శోషక పదార్థాల వినియోగం, ఇంధనాన్ని ఆదా చేసే దీపాల అమరిక వంటి అంశాలను వివరించారు. విద్యార్థుల అవగాహన పెంపొందించేలా వాస్తవ జీవన ఉదాహరణలు అందించడంతో పాటు, తన వృత్తిపరమైన అనుభవాలను వివరించారు. కార్యక్రమంలో ప్రేమ్, సమీర్, విజయ్ నాయుడు, అవినాష్ రెడ్డి, డా. ఈశ్వరరావు, డాక్టర్ జి. ఫణీంద్ర రెడ్డి, ఆర్కిటెక్చర్, ప్లానింగ్, గేమ్ డిజైన్ విభాగాల విద్యార్థులు, అధ్యాపకులు, ప్రొఫెషనల్స్ పాల్గొన్నారు.

సాక్షి

# వైవీయూ చెంతకే ఏఎఫ్‌యూ!

కడప ఎడ్యుకేషన్ : కడప నగరంలోని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీ మరి కొద్ది రోజుల్లో వైవీయూ చెంతకు చేరనుంది. 2020లో గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో తాత్కాలిక భవనాల్లో ప్రారంభమైన విశ్వ విద్యాలయం భవనాల లీజు గడువు 2024 డిసెంబర్‌తో ముగిసింది. కాగా దీనిపై తదుపరి నిర్ణయం తీసుకోవాలంటూ విశ్వ విద్యాలయ వైస్ చాన్సులర్ ప్రభుత్వానికి లేఖ రాశారు. కాగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సారధ్యంలోని ప్రభుత్వం 2023 లోనే వైవీయూ పక్కన 110 ఎకరాలు భూమిని విశ్వ విద్యాలయానికి కేటాయించిన సంగతి తెలిసిందే. కాగా సోమవారం ఉన్నత విద్యాధికారుల నుంచి వైవీయూ, ఏఎఫ్‌యూ అధికారులకు లేఖ అందింది. ప్రస్తుత ఆర్కిటెక్చర్ విశ్వ విద్యాలయాన్ని వైవీయూ ప్రాంగణంలోని గురుకలం భవనాల్లో నిర్వహించుకునేందుకు అనుమతించాలంటూ లేఖలో పేర్కొన్నారు. విశ్వ విద్యాలయ శాశ్వత భవనాలు నిర్మాణం పూర్తయ్యి.. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఏఎఫ్‌యూను వైవీయూ గురుకుల భవనంలోనే నిర్వహించాలని సూచించారు. దీనిపై ఇరు విశ్వ విద్యాలయాల వీసీలు చర్చించుకుని తదుపరి కార్యకరణ చేపట్టాలని పేర్కొన్నారు. దీంతో మరి కొద్దిరోజుల్లో ఏఎఫ్‌యూ వైవీయూ చెంతకు చేరనుంది.

ఆంధ్రప్రభ

# ఘనంగా డాక్టర్ వైఎస్ఆర్ అర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీలో మహిళా దినోత్సవం



మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్‌స్పెక్టర్ ఈదురు భాష, ఇన్‌స్పెక్టర్ కె. శాంతమ్మలు

**కడప ఎడ్యుకేషన్, మార్చి 5 (ఆంధ్ర ప్రభ):**

కడప నగర శివారులో డా. వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ లో బుధవారం మహిళా దినోత్సవ సందర్భంగా కడప నగరం ( యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) పోలీస్ స్టేషన్ నుండి ముఖ్య అతిథిగా ఇన్‌స్పెక్టర్ ఈదురు భాష, సబ్ ఇన్‌స్పెక్టర్ కె. శాంతమ్మ తమ అమూల్య సమాచారాన్ని మహిళా విద్యార్థులకు అందచేశారు. లింగ సమానత్వం అనే హాంశం పైన పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య జి. విశ్వనాధ కుమార్ పాల్గొని తమ విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు డా. ఉషా మాధురి, డా. వై. వరలక్ష్మి, కె. శాంతి, వర్సిటీ ప్రజాసంబంధాల అధికారి వి. శివకృష్ణా రెడ్డి, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

# ఏఎఫ్‌ఏయూలో 1,3 సెమిస్టర్ ఫలితాలు విడుదల



ఫలితాలను విడుదలచేస్తున్న వీసీ విశ్వనాథ్‌కుమార్

కడప ఎడ్యుకేషన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): నగరంలోని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ యూనవర్సిటీలో బుధవారం ఆర్కిటెక్చర్ విభాగానికి సంబంధించి 1,3 సెమిస్టర్ పరీక్ష ఫలితాలను వీసీ ప్రొఫెసర్ జి.విశ్వనాథ్‌కుమార్, రిజిస్ట్రార్ రాజశేఖర్‌కుమార్ రెడ్డి విడుదల చేశారు. వారు మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో ఫలితాలు విడుదల చేసేందుకు కృషిచేసిన సిబ్బందిని అభినందించారు. అదనపు పరీక్షల నియంత్రణ అధికారి జి.ఫణీంద్ర రెడ్డి, సహాయ పరీక్షల నియంత్రణ అధికారి ఉదయ్‌ప్రకాష్‌రెడ్డి, నారపురెడ్డి, పీఆర్‌సెల్ అధికారి వి.శివకృష్ణరెడ్డి పాల్గొన్నారు.

ABN
ఆంధ్రజ్యోతి

# 15 నుంచి ఈఏపీసెట్ దరఖాస్తులు.. మేలో పరీక్షలు

అమరావతి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీలో ప్రవేశాలకు నిర్వహించే ఈఏపీసెట్ నోటిఫికేషన్‌ను ఉన్నత విద్యామండలి బుధవారం విడుదల చేసింది. ఈనెల 15 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభవుతుందని, అపరాధ రుసుము లేకుండా ఏప్రిల్ 24 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చని వివరించింది. ఫైన్‌తో మే16 వరకు దరఖాస్తు చేసుకోచవ్చని పేర్కొంది. మే12 నుంచి విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చంది. మే 19, 20 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా స్ట్రీమ్ ప్రవేశ పరీక్షలు, 21 నుంచి 27 వరకు ఇంజనీరింగ్ స్ట్రీమ్ పరీక్షలు జరగనున్నాయి. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 13(నేడు) నుంచి ఏప్రిల్ 9 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని, మే 7న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపింది. ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాలకు ఈసెట్‌కు ఈనెల 12 నుంచి ఏప్రిల్ 7 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని, మే 6న ప్రవేశ పరీక్ష జరుగుతుందని వివరించింది.

13/03/2025 | Kadapa | Page : 2
Source : https://epaper.andhrajyothy.com

11:35

ఈనాడు
epaper.eenadu.net

# చారిత్రక ఆలయాలపై అధ్యయనం



భైరవకోన ఆలయ సముదాయం వద్ద విద్యార్థులు

**మారుతీనగర్, న్యూస్‌టుడే:** ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం రాష్ట్రంలోని చారిత్రక ఆలయాలు, హస్తకళల పరిశ్రమలపై ఒక పరిశోధన ప్రాజెక్టును ప్రారంభించినట్లు విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ విశ్వనాధకుమార్ తెలిపారు. ఇందులో ప్రకాశం జిల్లాలోని భైరవకోన ఆలయ సముదాయం, నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి రంగనాయకస్వామి ఆలయం, శ్రీవీరరామేంద్రస్వామి ఆలయం, పోలేరమ్మ ఆలయం, మన జిల్లాలోని వనిపెంట హస్తకళ పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలోని చారిత్రక ఆలయాలు, హస్తకళ పరిశ్రమలను పరిరక్షించడం, ప్రోత్సహించడం ఈ ప్రాజెక్టు లక్ష్యమని, దీని ద్వారా భవిష్యత్తు తరాలకు మన సంస్కృతి, వారసత్వాన్ని అందించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు ఆయా ప్రాంతాలను సందర్శించి, పరిశోధనలు చేస్తారని వివరించారు. రిజిస్ట్రార్ డాక్టర్ రాజేశ్వరకుమార్‌రెడ్డి, చిత్రకళ సమన్వయ కర్త భరున్‌మండల్, అధ్యాపకులు మనోహరరావు, సుజాత, పరమ్‌శివం అధ్వర్యంలో ఈ ప్రాజెక్టు నిర్వహిస్తున్నామని చెప్పారు.

Date : 18/03/2025 EditionName :
ANDHRA PRADESH( YSR ) PageNo :

ఆంధ్రప్రభ

# చారిత్రక ఆలయాలు, హస్తకళ పరిశ్రమలపై అధ్యయనం

**కడప ఎడ్యుకేషన్, మార్చి 17(ఆంధ్ర ప్రభ):** డా. వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం, కడప, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చారిత్రక ఆలయాలు, హస్తకళ పరిశ్రమలపై ఒక ముఖ్యమైన పరిశోధన ప్రాజెక్టు ను ప్రారంభించింది. ఈ పరిశోధన ప్రాజెక్ట్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ విశ్వనాధ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ రాజేశ్వర కుమార్ రెడ్డి, చిత్రకళ విభాగ సమన్వయకర్త భరున్ మండల, అధ్యాపకులు వై.వి. మనోహరరావు, ఇ. సుజాత, పరమ్ శివం ల ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది. ఈ పరిశోధనలో ప్రకాశం జిల్లాలోని భైరవకోణ ఆలయ సముదాయం, నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి రంగనాయక స్వామి ఆలయం, శ్రీ వీర రామేంద్ర స్వామి ఆలయం, పోలేరమ్మ ఆలయం, కడప జిల్లాలోని పనిపెంట హస్తకళ పరిశ్రమలు ఉన్నాయి. భైరవకోణ ఆలయ సముదాయం, 7వ లేదా 8వ శతాబ్దానికి చెందినదిగా భావించబడుతుంది. ఈ ఆలయాలు పల్లవుల నిర్మాణ శైలికి దగ్గరగా ఉండటం వల్ల పరిశోధకులు మరియు కళాకారులకు ఆసక్తికరంగా మారింది. ఉదయగిరి రంగనాయక స్వామి ఆలయం, గజపతుల కాలంలో నిర్మించబడింది మరియు విజయనగర సామ్రాజ్యం సమయంలో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ ఆలయం మిర్ జుమ్లా దండయాత్ర సమయంలో తీవ్రంగా దెబ్బతిన్నది. శ్రీ వీర రామేంద్ర స్వామి ఆలయం, పోలేరమ్మ ఆలయం భక్తుల ఆధ్యాత్మిక కేంద్రాలుగా ప్రసిద్ధి చెందాయి. పనిపెంట హస్తకళ పరిశ్రమ, పిత్తల శిల్పాలు మరియు ఆలయ విగ్రహాల తయారీలో ప్రసిద్ధి చెందింది. ఈ పరిశ్రమ అభివృద్ధి మరియు స్థానిక కళాకారుల నైపుణ్యాన్ని పరిశోధకులు విశ్లేషించారు. విశ్వవిద్యాలయం యొక్క ఈ పరిశోధన ప్రాజెక్ట్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చారిత్రక ఆలయాలు , హస్తకళ పరిశ్రమలను పరిరక్షించడం, ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రయత్నం ద్వారా భవిష్యత్ తరాలకు మన సంస్కృతి , వారసత్వాన్ని అందించడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వం కూడా చారిత్రక ఆలయాల పునరుద్ధరణ మరియు హస్తకళ పరిశ్రమల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ పరిశోధన ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలోని చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి విశ్వవిద్యాలయం కృషి చేస్తోంది.



చారిత్రాక ఆలయాలపై అధ్యాయంలో పాల్గొన్న వారు

సాక్షి

# వైవీయూ వీసీని కలిసిన ఏఎఫ్‌యూ వీసీ

**కడప ఎడ్యుకేషన్:** యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన అల్లం శ్రీనివాసరావును డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య జి. విశ్వనాథకుమార్, రిజిస్ట్రార్ రాజేష్‌కుమార్‌రెడ్డిలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం కడప నగరంలోని సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఇరువురు వీసీలు విశ్వవిద్యాలయాల ప్రగతికి సంబంధించిన అంశాలపై చర్చించుకున్నారు. యోగివేమన యూనివర్సిటీ కంట్రోల్‌లో ఉన్న గురుకుల భవనాలలో ఆర్కిటెక్చర్ యూనివర్సిటీని నిర్వహించుకొనుటకు అనుమతించవలసిందిగా కోరారు. ఈ మేరకు ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి పంపిన ఉత్తర్వులను అందచేశారు. ఈ ఉత్తర్వుల మేరకు త్వరలో ఒక నిర్ణయం తీసుకుని యూనివర్సిటీని నిర్వహించుకొనుటకు సహకరించాలని కోరారు.

**విశ్వవిద్యాలయం తల్లి లాంటిది**

మన తల్లిని మనం ఎంతగా ఇష్టపడతామో మన విశ్వవిద్యాలయాన్ని అంతే స్థాయిలో అభిమానించి ప్రగతి కోసం కృషి చేయాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు అన్నారు. శనివారం సాయంత్రం విశ్వవిద్యాలయంలోని తాళ్లపాక అన్నమాచార్య సెనేట్ హాల్లో ఆచార్యులు, సహాయ ఆచార్యులతో ఆయన సమావేశమయ్యారు. విశ్వవిద్యాలయ సమగ్ర ప్రగతికి ఆయన రూపొందించిన 8 పారామీటర్స్ అధ్యాపకులకు వివరించారు. జాతీయ విద్యా విధానం 2020 అనుసరించి మనం సమర్థవంతంగా పని చేయాలన్నారు. ప్రిన్సిపల్ ఎస్ రఘునాథ్ రెడ్డి, ఆచార్యులు పాల్గొన్నారు.



**వైవీయూ వీసీ శ్రీనివాసరావుకు పూలగుచ్ఛం అందచేస్తున్న ఏఎఫ్‌యూ వీసీ విశ్వనాథకుమార్**

**వైవీయూ వసతి గృహాల తనిఖీ**

యోగి వేమన విశ్వవిద్యాలయం వసతి గృహాలను ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు శనివారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల డైనింగ్ హాల్, కిచెన్, ఆహార పదార్థాల తయారీని ప్రత్యక్షంగా పరిశీలించారు. భోజనం, కూరలు రుచికరంగా ఉన్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా విద్యార్థులకు తయారు చేసిన భోజన పదార్థాలను ప్రిన్సిపల్ ఎస్ రఘునాథ్ రెడ్డితో కలిసి భోంచేశారు. సరుకుల స్టాక్‌ను పరిశీలించారు. వసతి గృహాల నిర్వహణ గురించి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి వీసీ కి వివరించారు.

**వైవీయూ వీసీకి శుభాకాంక్షలు**

వైవీయూ కొత్త ఇన్‌చార్జ్ ఉపకులపతిగా నియమితులైన ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావును నాన్–టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లం రాజశేఖర్ రెడ్డి , సభ్యులు కలిసి శనివారం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాన్–టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆయన నాయకత్వంలో విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామ న్నారు. కార్యక్రమంలో నాన్‌టీచింగ్ సభ్యులు నవీన్, శివ ప్రసాద్, రామసుబ్బయ్య, మల్లేశ్వర్ రెడ్డి, వాసు, అశోక్ రెడ్డి, రేణు, త్యాగరాజు, మహబూబ్ బాషా. రమణా రెడ్డి పాల్గొన్నారు.

23/03/2025 | YSR Kadapa (Kadapa City) | Page : 9
Source : https://epaper.sakshi.com/

# నేడు స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర

కడప కార్పొరేషన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

డా. వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నేడు స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ జి. విశ్వనాథ కుమార్, విద్యార్థులు, బోధ న బోధనేతర సిబ్బంది పాల్గొననున్నారు. పరిశుభ్రత, పారిశుధ్యం, పర్యావ రణ పరిరక్షణ మరియు సామాజిక బాధ్యతలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. విశ్వవిద్యాలయం స్వచ్ఛ, స్వర్ణ ఆం ధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, విద్యార్థు లలో సమాజంపై బాధ్యత చైతన్యాన్ని పెంపొందించడాన్ని ప్రోత్సహిస్తోంది.




వైఎస్ఆర్ కడప జిల్లా వార్తలు.. వే2న్యూస్‌లో. డౌన్లోడ్
way2news
way2.co/485v7k

## కడప: భవిష్యత్ ప్రణాళికలపై సుదీర్ఘ చర్చ

డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి. విశ్వనాథ కుమార్, కృష్ణా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. రామ్‌జీల మధ్య మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో సమావేశం నిర్వహించారు. విశ్వవిద్యాలయాల అభివృద్ధిపై, భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు. విద్యా ప్రమాణాల మెరుగుదల, పరిశోధన కార్యకలాపాలు, మౌలిక వనరుల అభివృద్ధి వంటి అంశాలపై దృష్టిపెట్టారు.

05:22 pm,19th Apr 2025

0 0 0

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

# ఆర్కిటెక్చర్ విభాగపు సెమిస్టర్ పరీక్షల ఫలితాలు

**కడప ఎడ్యుకేషన్, మార్చి 12 (ఆంధ్రప్రభ):** డా. వై.ఎస్.ఆర్ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలోని ఆర్కిటెక్చర్ విభాగపు 3వ, 1వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను వర్సిటీ ఉపకులపతి ఆచార్య జి. విశ్వనాథ కుమార్ , కులసచివులు రాజేష్ కుమార్ రెడ్డి బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా తక్కువ సమయం లో ఫలితాల విడుదల కు కృషిచేసిన సిబ్బందిని వీసీ అభినందించారు. కార్యక్రమంలో వర్సిటీ అదనపు పరీక్షల నియంత్రణాధికారి డా. జి. ఫణీంద్ర రెడ్డి, సహాయ పరీక్షల నియంత్రణాధికారి ఉదయప్రకాష్ రెడ్డి, నారపరెడ్డి మరియు వర్సిటీ ప్రజసంబంధాల అధికారి వి. శివకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

13/03/2025 | Kadapa | Page : 3
Source : https://epaper.prabhanews.com

ఆంధ్రప్రభ

# డాక్టర్ వైఎస్ఆర్ ఫైన్ ఆర్ట్స్ పెయింటింగ్ విద్యార్థులు బనియన్ ట్రీ ఆర్ట్ స్టూడియోలో అంతర్జాతీయ వర్క్షాప్, చిత్రకళా ప్రదర్శన

**కడప ఎడ్యుకేషన్, ఏ ప్రిల్ 3 (ఆంధ్ర ప్రభ):** హైదరాబాద్, - ప్రొఫెషనల్ కళా ప్రాక్టీస్, విద్యా వ్యవస్థ మధ్య అంతర్జాతీయ సంబంధాలను పెంపొందించే లక్ష్యంతో బనియన్ ట్రీ ఆర్ట్ స్టూడియో తన ప్రతిష్ఠాత్మకమైన కంటెంపరరీ కార్టోగ్రఫీ అంతర్జాతీయ వర్క్షాప్ కార్యక్రమంలో డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ పెయింటింగ్ విభాగ విద్యార్థులకు విశేష అవకాశం కల్పించారు. ప్రఖ్యాత కళాకారులు చిప్ప సుధాకర్ ఈ కార్యక్రమానికి మార్గదర్శకత్వం వహించారు. ఈ అంతర్జాతీయ వర్క్షాప్లో అంజనేయులు గుండు, చంద్ర భట్టాచార్య, ఇరన్న, జయభారతి బర్మన్, జోగెన్ చౌదరి, లక్ష్మీ వేలి, లక్ష్మా గౌడ్, మహేష్ బాలిగా, మనసు ప్రియ, మంజునాథ్ కామతి, పరేష్ మహతి, రాజేష్ నాటి, రమేష్‌గోర్జాల, రవీందర్ రెడ్డి, సచిన్ జల్తారే, సాజిద్ అమర్, సీమా ఖోలి, సుధాకర్ చిప్ప, తోట వైకుంఠం, టి. వెంకన్న, వినీతా కరీం, వినోద్ ధరోజ్, ఇతరులు పాల్గొన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ పెయింటింగ్ విభాగం మూడవ, నాల్గవ సంవత్సర విద్యార్థులు శ్రీనివాస్, రుద్రమూర్తి, మురళి సావర ఈ కార్యక్రమంలో విశేష అవకాశం పొందారు.మా యూనివర్సిటీ యాజమాన్యం మాకు ఇలాంటి విలువైన అవకాశాలను కల్పించిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విశ్వనాథ కుమార్ గారికి ధన్యవాదాలు అని తెలిపారు. శ్రీను విద్యార్థి అభిప్రాయపడుతూ అధునాతన కళాకారులుగా రూపొందడానికి ఇది మాకు గొప్ప అవకాశం అన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విశ్వనాథ కుమార్ ఈ అవకాశం కల్పించిన శ్రీ చిప్ప సుధాకర్ గారికి విద్యార్థులకు సహాయపడిన అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయం పెయింటింగ్ విభాగం కోఆర్డినేటర్ కూర్పాటి బారుణ మండల, మనోహర రావు, పరమశివం, సుజాత గారు వంటి అధ్యాపకులు కూడా పాల్గొన్నారు. మనోహర్‌రావు ఇలాంటి అవకాశాలు విద్యార్థులకు చేరువవుతాయని మాకు నమ్మకం ఉందని తెలిపారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

ఆంధ్రప్రభ

# డాక్టర్ వైఎస్ఆర్ ఫైన్ ఆర్ట్స్ పెయింటింగ్ విద్యార్థులు బనియన్ ట్రీ ఆర్ట్ స్టూడియోలో అంతర్జాతీయ వర్క్షాప్, చిత్రకళా ప్రదర్శన



ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**కడప ఎడ్యుకేషన్, ఏ ప్రిల్ 3 (ఆంధ్ర ప్రభ):** హైదరాబాద్, - ప్రొఫెషనల్ కళా ప్రాక్టీస్, విద్యా వ్యవస్థ మధ్య అంతర్జాతీయ సంబంధాలను పెంపొందించే లక్ష్యంతో బనియన్ ట్రీ ఆర్ట్ స్టూడియో తన ప్రతిష్ఠాత్మకమైన కంటెంపరరీ కార్టోగ్రఫీ అంతర్జాతీయ వర్క్షాప్ కార్యక్రమంలో డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ పెయింటింగ్ విభాగ విద్యార్థులకు విశేష అవకాశం కల్పించారు. ప్రఖ్యాత కళాకారులు చిప్ప సుధాకర్ ఈ కార్యక్రమానికి మార్గదర్శకత్వం వహించారు. ఈ అంతర్జాతీయ వర్క్షాప్లో అంజనేయులు గుండు, చంద్ర భట్టాచార్య, ఇరన్న, జయభారతి బర్మన్, జోగెన్ చౌదరి, లక్ష్మీ వేలి, లక్ష్మా గౌడ్, మహేష్ బాలిగా, మనసు ప్రియ, మంజునాథ్ కామతి, పరేష్ మహతి, రాజేష్ నాటి, రమేష్గోర్జాల, రవీందర్ రెడ్డి, సచిన్ జల్తారే, సాజిద్ అమర్, సీమా ఖోలి, సుధాకర్ చిప్ప, తోట వైకుంఠం, టి. వెంకన్న, వినీతా కరీం, వినోద్ ధరోజ్, ఇతరులు పాల్గొన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ పెయింటింగ్ విభాగం మూడవ, నాల్గవ సంవత్సర విద్యార్థులు శ్రీనివాస్, రుద్రమూర్తి, మురళి సావర ఈ కార్యక్రమంలో విశేష అవకాశం పొందారు.మా యూనివర్సిటీ యాజమాన్యం మాకు ఇలాంటి విలువైన అవకాశాలను కల్పించిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విశ్వనాథ కుమార్ గారికి ధన్యవాదాలు అని తెలిపారు. శ్రీను విద్యార్థి అభిప్రాయపడుతూ అధునాతన కళాకారులుగా రూపొందడానికి ఇది మాకు గొప్ప అవకాశం అన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విశ్వనాథ కుమార్ ఈ అవకాశం కల్పించిన శ్రీ చిప్ప సుధాకర్ గారికి విద్యార్థులకు సహాయపడిన అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయం పెయింటింగ్ విభాగం కోఆర్డినేటర్ కూర్పాటి బారుణ మండల, మనోహర రావు, పరమశివం, సుజాత గారు వంటి అధ్యాపకులు కూడా పాల్గొన్నారు. మనోహర్‌రావు ఇలాంటి అవకాశాలు విద్యార్థులకు చేరువవుతాయని మాకు నమ్మకం ఉందని తెలిపారు.

Estd. 1938
ఆంధ్రప్రభ
www.prabhanews.com
Journalism first!

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి



బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి నివాళులర్పించిన ప్రొఫెసర్ విశ్వనాథ కుమార్

**కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 (ఆంధ్ర ప్రభ)ః**

డా. వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో మహానాయకుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని విశేషంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ప్రొఫెసర్ విశ్వనాథ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ముఖ్యోపన్యాసం చేశారు. బాబు జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటాలను ప్ర

06/04/2025 | Kadapa | Page : 3
Source : https://epaper.prabhanews.com

సాక్షి

• కడప నగర శివార్లలోని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో ఉపకులపతి ప్రొఫెసర్ విశ్వనాథ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.

15/04/2025 | YSR Kadapa (Kadapa City) | Page : 11
Source : https://epaper.sakshi.com/

# స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

## జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఉత్సాహ భరితం



కార్యక్రమంలో పాల్గొన్న వారు

**కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 10 (ఆంధ్రప్రభ):** డా. వై.ఎస్.ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. విద్యార్థులు, అధ్యాపకులు పెద్దఎత్తున పాల్గొని, శుభ్రతపై తమ చైతన్యాన్ని చాటారు. కార్యక్రమం ప్రారంభంలో స్వచ్ఛత ప్రతిజ్ఞ తీసుకున్నారు. అనంతరం, ఒక్కసారి వాడే ప్లాస్టిక్ వినియోగం నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ప్లాస్టిక్ కారణంగా పర్యావరణానికి కలిగే ముప్పు, దీని ప్రత్యామ్నాయాల వినియోగ అవసరాన్ని స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, మరియు సామాజిక బాధ్యతలపై గాఢమైన అవగాహన కలిగింది. యూనివర్సిటీ తరఫున ఇదొక స్ఫూర్తిదాయకమైన అడుగుగా నిలిచింది.

## వైఎస్సార్ ఏఎఫ్‌యూలో స్వచ్ఛ ఆంధ్ర

కడప ఎడ్యుకేషన్ : డా. వై.ఎస్.ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పెద్దఎత్తున పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌ను వాడటం వల్ల పర్యావరణానికి కలిగే ముప్పు గురించి తెలియ చేశారు.